అధికారులతో సమీక్షిస్తున్న డీఎంహెచ్‌వో సాంబశివరావు

నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

వైద్యాధికారుల సమీక్షలో డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 18: ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకను గుణంగా పని చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు సూచించారు. జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ఆయన సమీక్షించారు. మాతాశిశు సంరక్షణ, వ్యాక్సినేషన్, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల వివరాల నమోదులో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలన్నారు. టీబీ వ్యాక్సినేషన్, నోటిఫికేషన్‌తోపాటు సాధారణ వ్యాక్సినేషన్ ప్రక్రియను వందశాతం నిర్వహించడానికి సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. 30 ఏళ్లకు పైబడిన వారికి హైపర్ టెన్షన్, మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, వెంటనే సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశ్, డాక్టర్ మోహన్‌సింగ్, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్, మాతాశిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్చన, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు పంపిస్తున్న ఉద్యమకారులు

ఉద్యమకారుల హామీలు అమలు చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 18: తెలంగాణ ఉద్యమకారులు పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ ఉద్యమకారులు పట్టణంలోని పోస్టాఫీస్‌కు వెళ్లి కార్డులను పోస్టు చేశారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఉద్యమ సంక్షేమ నిధి ఏర్పాటు చేసి ప్రతి ఉద్యమకారుడికి రూ. 25 వేల పెన్షన్‌తోపాటు 250 చదరపు గజాల ఇంటి స్థలం, డబుల్ బెడ్‌రూం ఇల్లు, బస్సు, రైలు పాస్‌లు అందజేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ చల్లా వెంకన్న, మహిళా ఉపాధ్యక్షురాలు కందికట్ల జయ, ప్రధాన కార్యదర్శి గూబ రాజు, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు బొట్ల పవన్, నల్లబెల్లి, నెక్కొండ, నర్సంపేట మండలాల శాఖ అధ్యక్షులు తంగెళ్ల భాస్కర్, కొత్త సంపత్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి బండి కొమురయ్య పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఏసీపీ నర్సయ్య

యువత క్రీడా రంగంలో రాణించాలి

వర్ధన్నపేట, ఫిబ్రవరి 18: యువత సెల్‌ఫోన్లతో సమయాన్ని వృథా చేయకుండా ఆసక్తి ఉన్న క్రీడా రంగంలో రాణించాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచించారు. మండలంలోని అంబేద్కర్‌నగర్‌లో యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుటీంతో జరిగిన పోటీలో ఆయన పాల్గొన్నారు. నేటి యువత ఎంతో విలువైన సమయాన్ని సెల్‌ఫోన్లలో వీడియోలు చేస్తూ వృథా చేసుకుంటూ భవిష్యత్‌లో పాడు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది యువకులు ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడి ఆర్థికంగా నష్టపోయి దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సైలు చందర్, రాజు, జవాన్లు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు 'ఎస్ఆర్ఆర్' చేయూత

బాధితులను పరామర్శిస్తున్న నేతలు

సంగెం, ఫిబ్రవరి 18: మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూతనిచ్చింది. మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కొండూరులో కర్ర అసిరెడ్డి, కోలన్‌పల్లిలో వంగాల యాకాంత, కొత్తూరులో ఆకారపు సోమక్క, వెంకటేశ్వరపల్లిలో మందపద్మ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల చొప్పున బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు అనిమిరెడ్డి, రంగు కుమార్, మధు, రవీందర్‌రెడ్డి, ఉపేందర్, వెంకటేశ్వర్లు, నర్సింగం, యాదగిరి, సత్యం, నందు, కృష్ణమూర్తి, వెంకన్న, యాకయ్య, విజయ్, స్వామి, శ్రీనివాస్, భాస్కర్, శ్రీను, రమేశ్, ఎల్లయ్య, ప్రతాప్‌రెడ్డి, కుమారస్వామి, శ్రీనివాస్, అంజయ్య, కుమార్, సతీశ్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు

మండలంలోని మైలారంలో ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు చేపట్టారు. ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి నిర్వాహకులకు సూచనలు చేశారు. పొరపాట్లకు తావులేకుండా క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, కోలా సంపత్, ఎల్లాస్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బాబోయ్ కోతులు, కుక్కలు

- బెంబేలెత్తుతున్న నగర ప్రజలు
- పిల్లలు, వృద్ధులపై దాడులు
- ఇండ్లల్లో చొరబడుతున్న వానరులు
- జీడబ్ల్యూఎంసీ నామమాత్రపు చర్యలు

శివనగర్‌లో గుంపులుగా సంచరిస్తున్న కోతులు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 18: నగరంలోని కాలనీల్లో అటు కోతులు.. ఇటు వీధికుక్కల సంచారం పెరిగిపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఎటు వెళ్లాలన్నా, తిరిగి ఇంటి రావాలన్నా ఆచితూచి ముందుకు సాగాల్సిన పరిస్థితులు దాపురించాయి. పొద్దు పొడిచిందిమొదలు.. రాత్రి వేళల్లో సైతం వీధికుక్కలు, కోతులు గుంపులుగా సంచరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోకి చొరబడి మూకుమ్మడి దాడులు చేస్తూ వస్తువులు, ఆహార పదార్థాలను చిందరవందర చేస్తున్నాయని వాపోతున్నారు. కోతులు విద్యార్థులపై దాడులు చేసి వారి వద్ద ఉన్న బ్యాగ్‌లు, టిఫిన్ బాక్స్‌లను లాగేస్తున్నాయి. దీంతో పిల్లలు వాటిని వదిలేసి పరిగెత్తుతున్నారు. అలాగే, మహిళలు, వృద్ధులు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో కోతులు వారిపై దాడి చేసి చేతుల్లో ఉన్న బ్యాగ్‌లను లాక్కుంటున్నాయి. ఇలాంటి ఘటనలతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. కుక్కలు కూడా తమ ప్రతాపం చూపుతున్నాయి. ముఖ్యంగా రైల్వేగేటు ప్రాంతంలోని శివనగర్, పుప్పాలగుట్ట, చింతల్ ప్రాంతాల్లో కోతులు స్వైరవిహారం చేస్తుంటే.. మరోవైపు కుక్కలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానికులు ఆరోపించారు. ఇక కుక్కలు ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై వెళ్తున్న వారి వెంట పడుతుండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికే చాలా మంది కుక్కలు, కోతుల దాడుల వల్ల గాయాలపాలయ్యారు.

నామమాత్రపు చర్యలు...

కుక్కలు, కోతుల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటి దాడిలో ప్రజలు గాయపడినప్పుడు అధికారులు హడావుడి చేసి నామమాత్రపు చర్యలతో సరిపెట్టుకుంటున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు పదేపదే ఫిర్యాదు చేస్తున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత శాఖల అధికారులు స్పందించి కోతులను పట్టి అడవులకు తరలించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పుప్పాలగుట్టలోని వీధిలో సంచరిస్తున్న కుక్కలు

బొడ్రాయి ప్రతిష్ఠ ఎప్పుడో?

విరాళాలు ఎవరి వద్ద ఉన్నాయో చెప్పాలంటున్న ప్రజలు

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 18: వరంగల్ 23వ డివిజన్ కొత్తవాడలో బొడ్రాయి ప్రతిష్ఠ ఎప్పుడని ప్రజలు నిర్వాహకులను ప్రశ్నిస్తున్నారు. అంగరంగ వైభవంగా గ్రామ దేవతలను ప్రతిష్ఠిస్తామని చెప్పి ఏడాదిన్నర క్రితం వసూలు చేసిన లక్షలాది రూపాయలు ఎవరి వద్ద ఉన్నాయో తెలియని దుస్థితి నెలకొంది. ఎన్నికలకు ముందు కొత్తవాడలో బొడ్రాయి ప్రతిష్ఠాపనకు స్థానికులు విరాళాలు సేకరించారు. సుమారు రూ. 50 లక్షల వరకు దాతలు విరాళాలు రాయగా, సుమారు రూ. 22 లక్షల వరకు నగదు వసూలైనట్లు తెలిసింది. ఈ డబ్బులు ఏడాదిన్నర నుంచి ఎవరి వద్ద ఉన్నాయో తెలియని స్థానికులు చెబుతున్నారు. డబ్బులు ఎవరి వద్ద ఉన్నాయో తేల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాగా, బొడ్రాయిని మొదట గోపాలస్వామి గుడి బస్టాఫ్ వద్ద ఉన్న స్థలంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కొంతమంది వ్యతిరేకించడంతో మళ్లీ మొదటికొచ్చింది. నాయకులు సమన్వయంతో బొడ్రాయిని ప్రతిష్ఠించాలని స్థానికులు కోరుతున్నారు.

సైనిక్‌స్కూల్ విద్యార్థి ఖమ్మంలో ప్రత్యక్షం

ఖానాపురం, ఫిబ్రవరి 18: అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌కు చెందిన ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి వజ్ర సాయివర్ధన్ సోమవారం అదృశ్యం కాగా, మంగళవారం ఖమ్మం జిల్లా ఇల్లందులో ఆచూకీ లభించింది. సైనిక్‌స్కూల్‌లో ఈ నెల 16న ఓ విద్యార్థి బర్త్‌డే వేడుకల సందర్భంగా తోటి విద్యార్థులతో ఘర్షణ జరిగింది. దీంతో మనస్థాపానికి గురైన సాయివర్ధన్ ఈ నెల 17న తెల్లవారుజామున పాఠశాల నుంచి వెళ్లిపోయయాడు. టీచర్లు విద్యార్థి తండ్రి నారాయణకు సమాచారమిచ్చారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో విచారణ చేపట్టిన పోలీసులు ఖమ్మం జిల్లా ఇల్లందులో కనుగొని తల్లిదండ్రులకు అప్పిగించారు.

రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం

గీసుగొండ, ఫిబ్రవరి 18: గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. మండలంలోని గంగదేవిపల్లిలో మంగళవారం రాత్రి గీసుగొండ, ఆత్మకూరు, సంగెం, నడికూడ మండలాల రైతులతో ఆయన మాట్లాడారు. రైతులకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రీన్‌ఫీల్డ్‌లో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

మూఢ నమ్మకాలను విశ్వసించొద్దు

నల్లబెల్లి, ఫిబ్రవరి 18: మూఢ నమ్మకాలను విశ్వసించొద్దని ఎస్సై వడిచర్ల గోవర్ధన్ అన్నారు. మూడుచెక్కలపల్లె పల్లెప్రకృతి వనంలో రాత్రివేళలో గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేశారు. విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నర్సరీలో ఉన్న పూజా సామగ్రిని తొలగించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

'అంత్యోదయ కార్డులు ఇవ్వాలి'

గీసుగొండ, ఫిబ్రవరి 18: జిల్లాలోని ఆదివాసీ తోటి గిరిజన కుటుంబాలకు ఆహార భద్రత, అంత్యోదయ కార్డులు ఇవ్వాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్ర రఘు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వరంగల్ ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని గుర్తుచేశారు. మైదానం ప్రాంతాల్లో జీవిస్తున్న ఆదివాసీల జీవన విధానాలను గుర్తించి, వారికి కార్డులు అందించాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు సాంబయ్య, హరీశ్, నాగరాజు పాల్గొన్నారు.

నాగారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

నెక్కొండ, ఫిబ్రవరి 18: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు మండలంలోని నాగారం మాజీ సర్పంచ్ పర్కాల భిక్షం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన సభ్యత్వాన్ని రద్దు చేసి రాజీనామాను ఆమోదించాలని అధిష్ఠానాన్ని కోరినట్లు వెల్లడించారు.

చెరువు పూడికతీత పనుల్లో వేగం పెంచాలి

వరంగల్, ఫిబ్రవరి 18: భద్రకాళీ చెరువు పూడికతీత పనుల్లో వేగం పెంచాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో చెరువును పరిశీలించారు. పూడికతీత పనులు, మట్టి తరలింపుపై చర్చించారు. మట్టి తరలించే వాహన రాకపోకలకు వీలుగా అంతర్గతరోడ్డు నిర్మించాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్డీవో రమేశ్ రాథోడ్, మున్సినల్, కుడా, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల విహార యాత్ర

పర్వతగిరి, ఫిబ్రవరి 18: ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు మంగళవారం పాకాల బొటానికల్ పార్కును సందర్శించారు. 606 మంది విద్యార్థులతో పాటు గురుకులం సిబ్బంది వెళ్లినట్లు ప్రిన్సిపాల్ అపర్ణ తెలిపారు.

పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

కాశీబుగ్గ, ఫిబ్రవరి 18: పత్తిని సీసీఐ ద్వారా మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు సీసీఐ జనరల్ మేనేజర్ అర్జున్ దావే ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల థర్డ్‌పార్టీ డేటా సెంటర్‌లో తీవ్ర నెట్‌వర్క్ అంతరాయం కారణంగా ఈ నెల 9 నుంచి పత్తి సేకరణ కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడిందన్నారు. నెట్‌వర్క్ వ్యవస్థను పునరుద్ధరించినందున వెంటనే పత్తి సేకరణను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పత్తిని చివరకు వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు.

లేబర్‌కాలనీలో రోడ్డు ప్రమాదం

కాశీబుగ్గ, ఫిబ్రవరి 18: వరంగల్ నర్సంపేటరోడ్డులోని లేబర్‌కాలనీలో మంగళవారం మధ్యాహ్నం కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జు అయింది. అదృష్టవశాత్తు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నర్సంపేట నుంచి వరంగల్‌కు వస్తున్న టిప్పర్ ఓవర్‌టేక్ చేసి కారును ఢీకొట్టింది. దీంతో కారు డివైడర్ పైకి వెళ్లింది. ఇందులో ఉన్న నర్సంపేటకు చెందిన కూచన రవి, శంకరయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మిల్స్ కాలనీ పోలీసులు విచారణ చేపట్టారు.

తాగు, సాగు నీటికి ఇబ్బందుల్లేవు

- యాసంగిలో 2.28 లక్షల ఎకరాల్లో సాగు
- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 18: జిల్లాలో ఆవాసాలకు మిషన్ భగీరథ తాగునీరు, వ్యవసాయ భూములకు సాగునీటికి ఎలాంటి ఇబ్బందుల్లేవని కలెక్టర్ సత్యశారద అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంగళవారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను ఆమె కలెక్టరేట్ నుంచి వీక్షించారు. జిల్లాలోని 75 ప్రభుత్వ సంక్షేమ శాఖల గురుకులాలు, వసతి గృహాల్లో వినూత్నంగా విద్యార్థుల డార్మెటరీల్లో ఫిర్యాదుల బాక్స్‌ను అమర్చే పద్ధతి తీసుకురావడం, చలికాలం వేడి నీళ్లు అందించడం, ఆకస్మిక తనిఖీలు, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్న కలెక్టర్ సత్య శారద తీరును ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి ప్రశంసించారు. జిల్లాలో యాసంగి సీజన్‌లో 2.28 లక్షల ఎకరాలు సాగైనట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో రూ. 1.63 లక్షల మంది రైతులు ఉండగా, రైతు భరోసా పథకంలో 91 వేల మంది రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. అలాగే, అధికారులతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను తరచూ తనిఖీలు చేయిస్తున్నామని, దీంతో ఆహారంలో నాణ్యత, విద్యా బోధన మెరుగుపడిందన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయల నాణ్యతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సమీక్షలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్‌రావు, డీఏవో అనురాధ, డీఎస్‌సీవో కిష్టయ్య పాల్గొన్నారు.

నాచినపల్లి విద్యార్థి ఆవిష్కరణకు గుర్తింపు

జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న విద్యార్థి రిషిక్

దుగ్గొండి, ఫిబ్రవరి 18: కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఇన్నోవేషన్ మారథన్ పోటీలకు మండలంలోని నాచినపల్లి జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి రిషిక్ రూపొందించిన ఎనీ టైం బ్యాగ్(ఏబీటీ) ఎంపికైంది. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఉత్పత్తి, డిజైన్ థింకింగ్ వంటి లక్షణాలు పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి పోటీలకు 1.20 లక్షల ఆవిష్కరణలు రాగా, 12 వందలు ఎంపికయ్యాయి. ఇందులో రిషిక్ రూపొందించిన ఏబీటీ ఉంది. మంగళవారం రాజ్‌కోట్‌లోని ఆర్కే యూనివర్సిటీ ప్రొఫెసర్లకు జూమ్ ద్వారా విద్యార్థి వివరించారు. ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోయి కాలుష్యానికి దారితీస్తున్నదని, ప్లాస్టిక్‌కు బదులు పర్యావరణహిత బ్యాగ్‌లను వాడేలా గైడ్ టీచర్ సుమలత పర్యవేక్షణలో రూపొందించిన ఎనీ టైం బ్యాగ్‌ను ఆవిష్కరించగా, ప్రొఫెసర్లు ప్రశంసించారు.

అంతర్రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ల పరిశీలన

చండీగఢ్ మార్కెట్‌ను సందర్శిస్తున్న బృందం

కాశీబుగ్గ, ఫిబ్రవరి 18: పంజాబ్, హర్యానా, చండీగఢ్ వ్యవసాయ మార్కెట్లలో రైతుల వద్ద వసూలు చేస్తున్న చార్జీలు తెలుసుకునేందుకు తెలంగాణ రైతు కార్మిక సంఘాల ప్రతినిధి బృందం సోమవారం పర్యటనకు వెళ్లింది. ఈ సందర్భంగా ఆయా మార్కెట్లలో రైతుల నుంచి వసూలు చేస్తున్న చార్జీలు, అదేవిధంగా కార్మికులకు చెల్లిస్తున్న చార్జీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి రైతు సంఘం, కార్మిక సంఘాలు, కమీషన్ ఏజెంట్లతోపాటు మార్కెట్ కమిటీల అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. త్వరలోనే మార్కెటింగ్ శాఖకు పూర్తి వివరాలతో కూడిన నివేదిక అందజేస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో దడువాయి రాష్ట్ర నాయకులు సరసాని సురేందర్‌రెడ్డి, నేనావత్ రవికుమార్, వాసం సంజీవకుమార్, బోనాల వీరన్నతోపాటు ఏఐకేఫ్ జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ సింగ్, ఎం చందర్‌రావు పాల్గొన్నారు.

జైల్ల శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్‌బంకు ప్రారంభం

వాహనదారుడికి పెట్రోల్ పోస్తున్న జైల్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా

కరీమాబాద్, ఫిబ్రవరి 18: జైళ్లశాఖ ఆధ్వర్యంలో మామునూరులోని జైలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును మంగళవారం జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ప్రారంభించారు. పెట్రోల్ బంకు ఏర్పాటు హర్షణీయమన్నారు. సిబ్బంది విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వాహనదారులకు ఆమె పెట్రోల్ పోశారు. కార్యక్రమంలో వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, కలెక్టర్ సత్య శారద, వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా, జైలు సూపరింటెండెంట్ పూర్ణచందర్ పాల్గొన్నారు.

ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి

ప్లాంట్‌ను పరిశీలిస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్, ఫిబ్రవరి 18: బయోగ్యాస్ ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని మేయర్ గుండు సుధారాణి సూచించారు. కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలోని బయోగ్యాస్ ప్లాంట్‌ను మంగళవారం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిత్యం ఆహార వ్యర్థాలు, కూరగాయల వ్యర్థాలు సేకరించి బయోగ్యాస్ ప్లాంట్‌కు తరలించాలన్నారు. రోజూ సుమారు రెండు టన్నుల వ్యర్థాలను తరలిస్తే బయోగ్యాస్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఈ విద్యుత్‌ను కార్పొరేషన్ కార్యాలయానికి రెండు గంటలు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. తడి చెత్త ద్వారా ఉత్పత్తయ్యే ఎరువును హార్టికల్చర్ విభాగంగా ద్వారా నర్సరీల్లోని మొక్కల పెంపకానికి వినియోగించాలన్నారు.

తలనీలాల టెండర్‌పై విచారణ

విచారణ చేస్తున్న మైనార్టీ అధికారి రమేశ్

పర్వతగిరి, ఫిబ్రవరి 18: అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాల టెండర్‌లో జరిగిన అవకతవకలపై మంగళవారం జిల్లా మైనార్టీ అధికారి టీ రమేశ్ విచారణ చేపట్టారు. కొన్ని రోజులుగా టెండర్ నిర్వహించకుండానే ఇన్‌స్పెక్టర్, సూపరింటెండెంట్, ఓ క్షౌరకుడు కలిసి అక్రమంగా తలనీలాలను మాయం చేశారని స్థానికులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేసినట్లు రమేశ్ తెలిపారు. దర్గా కల్యాణకట్ట వద్ద పర్యవేక్షణ కొరవడిందని, పూర్తి స్థాయి విచారణ చేసి కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు.

కొత్తపేటలో క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కేసీఆర్ పాలనను కోరుకుంటున్న ప్రజలు

కాశీబుగ్గ, ఫిబ్రవరి 18: వరంగల్ 3వ డివిజన్ కొత్తపేటలో బీఆర్ఎస్ అధ్యక్షుడు బొచ్చు రాజు ఆధ్వర్యంలో రూపొందించిన పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట డివిజన్ ఫోరం అధ్యక్షుడు, వరంగల్ పీఏసీఎస్ డైరెక్టర్ నేరెళ్ల రాజు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని కొనియాడారు. ఆయన హయాంలోనే విలీన గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందినట్లు చెప్పారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఇసంపెల్లి శ్రీనివాస్, సంజీవ, జన్ను సతీశ్, నాగవరపు సుధాకర్, నేరెళ్ల భిక్షపతి, ఇసంపెల్లి సుందర్శన్, సదీరం కుమార్, కొండా కుమారస్వామి, ఇసంపెల్లి వేణు, శ్రీనివాస్, రాజు, రాజేందర్, భిక్షపతి, ఐలయ్య, బాబు, పిట్టల రాజు, ఈదూర్ నరేందర్ పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్

డ్రైనేజీ నిర్మాణానికి సహకరించాలి

కరీమాబాద్, ఫిబ్రవరి 18: కాలనీవాసులు డ్రైన